లక్ష్మీ కళా చిత్ర వారి...

రైతుబిడ్డ

దర్శకత్వం:
బి.ఎ.సుబ్బారావు



నిర్మాత
కోట్ల వెంకట్రామయ్య

నిర్వహణ:
మేడా వెంకటరమణమ

తెర ముందు

నటరత్న ఎన్. టి. రామారావు, జగ్గయ్య, రాజనాల,
సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రాజబాబు, నల్ల
రామమూర్తి, కుమ్మరి మేష్టార్ఘు, శ్రీధర్, బొడ్డపాటి,
వడ్లమాని, సి. హెచ్. కృష్ణమూర్తి,
వాణిశ్రీ, అనూరాధ, శాంతకుమారి, ఛాయాదేవి సుజాత,
ప్రసన్నరాణి మొ॥వారు

తెర వెనుక

కథ : జి. బాలసుబ్రమణ్యం — మాటలు : పినిసెట్టి

సంగీతం : ఎస్. హనుమంతరావు — ఛాయ : జె. సత్యనారాయణ

శిల్పం : వాలి — కూర్పు : మార్తాండ్

నృత్యాలు : జెమినీ రాజు, వెంపటి చినసత్యం
అసోసియేట్ డైరెక్టరు : పి. ఎమ్. వెంకటేశ్వరరావు
ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్ : బి. ఎ. రమేశ్
ప్రొడక్షన్ మేనేజర్ : ఎ. సుబ్రమణ్యం
నిర్వహణ : మేడా వెంకటరమణమూర్తి
ప్రెస్ పబ్లిసిటీ : విజయ పబ్లిసిటీస్, విజయవాడ

రిలీజ్ :

ఆంధ్ర: విజయ కంబైన్స్ నైజాం: ఎస్. ఎన్. ఎ. పి. సీడెడ్: బలరాం

నిర్మాత :
కోట్ల వెంకట్రామయ్య

స్క్రీన్‌ప్లే దర్శకత్వం :
బి. ఏ. సుబ్బారావు

లక్ష్మీ కళాచిత్ర వారి

"రైతు బిడ్డ" (చిత్ర కథ)

జమీందారు జగపతిరావు మొదటి కుమారుడు రాము. మొదటిభార్య కన్నుమూయడంతో తనకొడుక్కి తల్లిలేని లోటు తీర్చడానికి లక్ష్మీదేవిని ద్వితీయ కళత్రంగా స్వీకరించాడు జమీందారు. అందుకు తగ్గట్టు ఆమె రామును కన్నకొడుకుకన్నా ఎక్కువ ప్రేమతో చూసుకోసాగింది. రాము కూడా ఆమెను దైవస్వరూపిణిగా ఎంచి ఆమెమాటను జవదాటేవాడుకాదు. ఆమెకొడుకు ప్రసాద్. రామూ - ప్రసాద్ రామ లక్ష్మణుల్లా ఎంతో అన్యోన్యంగా పెరగసాగారు. జగపతిరావుగారు పరమపదించడంతో ఆస్తి అజమాయిషీ అంతా రాముచేతిలోనే ఉంచింది లక్ష్మీదేవి. రాము జమీందారు బిడ్డఅయినా, రైతులా కష్టించి పనిచేయాలన్న పట్టుదలగల వ్యక్తి. తన తమ్ముడు ప్రసాద్ పెద్ద డాక్టరై ఆఊళ్లో పేదసాదలకు వైద్యం చేసి కీర్తినార్జించాలని రాము ఆశయం.

ఆ ఊళ్లో భూషయ్య పేదలపాలిట రాక్షసుడై, ఎక్కువ వడ్డీలకు అప్పులిచ్చి పీడించసాగాడు. అతనికి ఆదినుంచి జగపతిరావుకుటుంబంపై కక్ష. అతని కూతురు రాధ, ప్రసాద్ ఒకే కాలేజీలో చదువుకుంటున్నారు. క్రమక్రమంగా ఇద్దరు ప్రేమించుకున్నారు.

అదే ఊళ్లోని రైతు ధర్మయ్య కూతుళ్లు శారద, శాంత. అతని పెద్ద అల్లుడు పుల్లయ్య. ముక్కుసూటి మనిషి. అన్యాయాలను అక్రమాలను సహించలేడు. అందుకే అతని అడ్డు తొలగించుకోడానికి భూషయ్య లేనిపోని నేరాన్నిమోపి అతన్ని జైలుకి పంపించాడు. ధర్మయ్య కూడా నమ్మి అల్లుణ్ని అసహ్యించుకుంటాడు.

రాధ, శాంత బాల్య స్నేహితురాండ్రు. రాము సహృదయంచే శాంత ఆకర్షించబడి అతన్ని మనసారా ప్రేమించింది.

నానాటికి మితిమీరిపోతున్న భూషయ్య అన్యాయాల బారినుండి గ్రామ ప్రజలను రక్షించడానికి రాము శాంతతో, గ్రామ ప్రజలతో కలసి

"సమిష్టి వ్యవసాయ క్షేత్రా"న్ని ప్రభుత్వ సాయంతో స్థాపించాడు. ఇది తెలిసిన భూషయ్యకు కన్నెర్రకాగా రాముపై అన్యాయంగా నిందవేసి రాముని దొంగగా గ్రామప్రజల యెదుట నమ్మించాడు. పోయిందన్న డబ్బును లక్ష్మీదేవి చెల్లించి రాముని దూషించగా, రాము ఆ గ్రామం వదలి వెళ్ళిపోయాడు. రాము నిరపరాధి అని నిరూపించడానికి భూషయ్యకు ఎత్తులకు పైఎత్తులు వేశాడు పుల్లయ్య.

భూషయ్య తనకూతురు రాధను ప్రసాద్‌కిచ్చి వివాహం చేయడానికి ఒక షరతుపెట్టాడు. జమీందారు ఆ ఆస్తిలో సగభాగం ప్రసాద్‌పేర ఉండాలని ఆ షరతు. భూషయ్య కుట్రతెలియని ప్రసాద్ ఆ ఆస్తిలో సగంవాటా కోసం తల్లితో ఘర్షణపడి రామును వంచకుడుగా దూషించాడు. తమ్ముడి కోర్కెను తీర్చడానికి రాము నిర్ణయిస్తే, తరతరాలుగా వస్తున్న ఆ ఆస్తిని విడదీసేహక్కు తనకులేదని, తనభర్త ఆ ఆస్తినంతా రాముపేరనే వ్రాయగా తాను సాక్షిసంతకం చేసింది గనుక, ఆ ఆస్తి పంచడానికి వీల్లేదని లక్ష్మీదేవి స్పష్టంచేసింది. తల చెడి ఆ యింట్లో తలదాచుకున్న సుందరమ్మ అనే లక్ష్మీదేవి గయ్యాళి అక్క దుర్బోధలతో ప్రసాద్ ఆ ఆస్తి విషయమై పంచాయతీ జరగాలని పట్టుబట్టాడు. గ్రామ పంచాయతీలో పెద్దమనుషుల ఎదుట యావదాస్తిని తమ్ముడిపేర రాస్తున్నానని రాము అనగా, అంతేకాదు అతనికి పుట్టబోయే సంతానానికి కూడ ఆ ఆస్తిమీద ఏ విధమైన హక్కు వుండదని రాసివ్వమన్నాడు భూషయ్య. అందుకు రాము, తాను జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటాననీ, ఊరి పెద్దలయెదుట ప్రమాణంచేసి పత్రాలమీద సంతకం పెట్టాడు.

రాముకి మనసిచ్చిన శాంత గతి ఏమైంది ?

భూషయ్య అన్యాయాలు అక్రమాలు ఎంతకాలమని సాగుతాయి ?

విడిపోయిన అన్నదమ్ములు ఏనాటికైనా కలుస్తారా ?

వెండితెరపై చూడండి.

పాటలు

పాడినవారు : **1** రచన :

ఘంటసాల & కోరస్ కొసరాజు

రాము : దేవుడు సృష్టించాడు లోకాలూ
ఈ – మనిషే కల్పించాడు భేదాలు ॥దే॥
పంచెగట్టి మట్టిలో దిగితే
బీదాబిక్కి భావముండదు
ఒళ్లువిరిచి చాకిరికి వంగితే
గొప్పవాడినను అహం వుండదు
రైతే మేడి పట్టకపోతే......ఓ ఓ ఓ
నవధాన్యం పండించకపోతే
తినడానికి నీకెక్కడ వుందీ
ఇంకా నీ బ్రతుకేముందీ ॥దే॥
మూడంతస్తుల మేడల్లోనా
సంతోషం కనబడదయ్యా
ఓడల్లాంటి కారుల్లోనా
సంతుష్టన్నది కరువయ్యా
వెచ్చని పూరిగుడిసెల్లోనా ఓ ఓ ఓ
పచ్చని పొలాల పైరుల్లోనా
శ్రమపడుతుండే పిచ్చిరైతులా
ఏమబ్బొబ్బొయిలో వుందిరా సుఖం ॥దే॥
ధనగర్వమ్మున నిక్కేవాడికి
శాంతి యన్నదే వుండదురా
రాజకీయముల మునిగేవాడికి
జీవితమెల్ల అశాంతేరా
నాదని భూమిని నమ్మినవాడికి
నాగలిబట్టి దున్నేవాడికి
ఉన్నది ఎంతో సంతృప్తి
ఉన్నదితో సుఖ సంపత్తి ॥దే॥

పాడినవారు : **2** రచన :
పి. సుశీల & కోరస్ సి. నారాయణరెడ్డి

శాంత : అ — అమ్మ ఆ — ఆవు
అమ్మవంటిదే ఆవు
అది తెలుసుకో నీవు
ఇ — ఇల్లు ఈ — ఈశ్వరుడు
ఇంటిని ఇలనూ కాచేదెవడు ?
ఈశ్వరుడు ! పరమేశ్వరుడు !

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ — చ ఛ జ ఝ ఞ
ట ఠ డ ఢ ణ — త థ ద ధ న
ప ఫ బ భ మ — య ర ల వ
శ ష స హ ళ క్ష
అ మొదలుకొని క్ష వరకు మన
అక్షరాలు యాభై యారూ
అక్షరమాల నేర్చుకొని
ఆపై బ్రతుకులు దిద్దుకొని
చక్కని పౌరులు కావాలి !-మన
జాతికి పేరు తేవాలి ॥అ—అమ్మ॥
అందరిదీ ఒకేకులం
అందరమూ మానవులం
కండలు పెంచితె సరిపోదు
కావాలయ్యా బుద్ధిబలం ॥అ—అమ్మ॥
మనభాషలు వేరైనా - మన మతాలువేరైనా
జీసస్ — ఈశ్వర్ — అల్లా...
ఈశ్వర అల్లా తేరేనామ్
సబకో సన్మతి దే భగవాన్

కోరస్ : రఘుపతి రాఘవ రాజారామ్
పతీత పావన సీతారామ్

శాంత : ఈశ్వర్ అల్లా తేరేనామ్
సబ్‌కో సన్మతీ దే భగవాన్

కోరస్ : రఘుపతి రాఘవ రాజారామ్
పతీత పావన సీతారామ్

శాంత : మన భాషలు వేరే ఐనా
మన మతాలు వేరే ఐనా
పాలూ పైరూ ఒకటే ! భూ
మాత అందరికొకటె

శాంత : పేదా గొప్పా భేదాలు
పెళ్ళగించుకొని పోవాలి
గిరిజనుడే పురజనుడె
ధరా చక్రమును తిప్పాలి ఈ
ధరా చక్రమును తిప్పాలి

॥అ—అమ్మ ఆ—ఆవు॥

పాడినవారు : **3** రచన :
ఘంటసాల, సుశీల సి. నారాయణరెడ్డి

శాంత : అ — ఆ
రాము : అ — అమ్మ ఆ — ఆవు
అమ్మవంటిదే ఆవు ! అది తెలుసుకో నీవు
రాము : ఇ — ఇల్లు — ఈ —
శాంత : ఈశ్వరుడు !
రాము : ఇంటిని ఇలనూ కాచేదెవరు ?
ఈశ్వరుడు. పరమేశ్వరుడు !!
శాంత : అప్పుడే అక్షరాలన్నీ నేర్చేసుకున్నారే ?

రాము : (నవ్వుతూ) అక్షరాలు అవేఐనా అర్థాలువేరు
అ — అనురాగం ఆ — ఆనందం
అక్షరాలు అవేఐనా అర్థాలు వేరు।
చెప్పండి సరికొత్త పాఠాలు
మాష్టారు ఇకచెప్పండి సరికొత్త పాఠాలు

శాంత : నెలవంక కంటబడితే కలువమ్మ నవ్వుతుంది
గోరింక వెంటబడితే చిలుకమ్మ కులుకుతుంది
ఎందుకో। తెలుసుకో

రాము : చిలకమ్మ ఎగిరేది। కలువమ్మ వాడేది
చెలియా నీ వలపేమో। కలకాలం నిలచేది
॥చిలకమ్మ॥

తెలుసుకో ! తెలుసుకో !

శాంత : నీచూపు సోకగానే నాచెంప కందిపోయె
నీమోము చూడగానే నామేను పొంగిపోయె
ఎందుకో ! తెలుసుకో ! తెలుసుకో

రాము : నీచెంప చిగురింత। నీమేని పులకింత
కనరాని ఒకవింత। కావాలి మరికొంత
తెలుసుకో ! తెలుసుకో ! ॥నీచెంప॥

రాము — శాంత : అ — అనురాగం ఆ — ఆనందం
అక్షరాలు అవేఐనా ! అర్థాలు వేరు

రాము : ఇక చెప్పండి సరికొత్త పాఠాలు

శాంత : ఇంకాచెప్పాలా సరికొత్త పాఠాలు

4

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రమణ్యం

రచన : సి. నారాయణరెడ్డి

సాకీ : ప్రసాద్ : దిక్కులను చూసేవు
దిగులుగా నిలిచేవు !

అనుకున్న కబురందలేదా । ఎందు
కమ్మాయి నీకింత బాధ ।

ప్రసాద్ : ఓ ఓ ఓ విరిసిన మరుమల్లీ
(పల్లవి) జరుగును మనపెళ్ళి
ముత్యాల పందిరిలోనా
మురిపాల సందడిలోనా ।
మురిపాల సందడిలోనా

రాధ : అమ్మగారి దీవనలు అందుకున్నారా
అన్నగారు అందుకు సరేనన్నారా

ప్రసాద్ : ఓ.....ఓ.....ఓ.....ఆ.....ఆ ఆ....

రాధ : అమ్మగారి దీవనలు అందుకున్నారా
అన్నగారు అందుకు సరేనన్నారా

ప్రసాద్ : మనసు కనుగొన్నారు। ప్రణయకథవిన్నారు
మనసు కనుగొన్నారు । ప్రణయకథ విన్నారు
మనల మన్నించారు । మనువు కుదిరించారు
విరిసిన మరుమల్లీ । జరుగును మనపెళ్ళి

రాధ : పెళ్ళితోనె బులపాటం చెల్లునంటావా
కళ్ళలోన కలకాలం దాచుకుంటావా

ప్రసాద్ : వలచి కాదంటానా । కలసి విడిపోతానా
వలచి కాదంటానా । కలసి విడిపోతానా ।
ఏకమైవుందాము । ఎన్నిజన్మలకైనా॥
విరిసిన మరుమల్లీ । జరుగును మనపెళ్ళి.

5

పాడినవారు : రచన :
పిఠాపురం నాగేశ్వరరావు కొసరాజు
యల్. ఆర్. ఈశ్వరి

ఎల్లయ్య : ఏమే బాలా । ఏందే గోలా ।
నిను నేను వలచీ – వచ్చానే లైలా!

అమృతం : అర్ధరాత్రిని నిద్దరపొద్దున వచ్చావా ?
యీ – పరాయిపిల్లను అన్యాయంగా
బజార్న పెడతావా ?

నన్ను – బజార్న పెడతావా !
ఏమయ్యో ! ఏమయ్యో ! ఏమయ్యో !
మామయ్యో ! మామయ్యో ! మామయ్యో

ఎల్లయ్య : పరాయిదానవు నువ్ కావు
నా సొంతదానివై ఉన్నావు
ప్రేమపక్షులకు పగలూరేయ్యను
భేదాలేమీ లేనేలేవు
చమక్ ! చమక్ ! చమ్ ! ॥అర్ధరాత్రిని॥

అమృతం : పక్కన ఉన్న మా అయ్య
పసికట్టాడంటే ఓరయ్యో ఓహో ఓహో
మక్కెలిరగ గొడతాడయ్యో
నీ నిషా ఎగిరిపోతుందయ్యో ఓ ఓ ఓ
॥అర్ధరాత్రిని॥

ఎల్లయ్య : చుక్కేశాడూ – నిదరోయాడు
మనగొడవేమీ వినుకోలేడు పిల్లా ! పిల్లోయ్ !
బిత్తరపోయీ అదిలెత్తేవు
ఒళ్లోకూసో గుమ్మవుతావు
పిల్లా పిల్లా ! పిల్లా పిల్లా ! అమృతం అమృతం
అమృతం నా అమృతం ! ॥అర్ధరాత్రిని॥

అమృతం : అబ్బబ్బో మొనగాడయ్యో
ఎర్రిమీత ఉన్నాడయ్యో
తెల్లారినాక చూద్దామయ్యా
తీరికచేసుక రావయ్య
చమక్ ! చమక్ ! చమ్ ! ॥అర్ధరాత్రిని॥

పాడినవారు — రచన :
ఘంటసాల, సుశీల & కోరస్ — కొసరాజు

రైతే రాజ్యం ఏలాలీ ! – మనరైతుకు రక్షణ కావాలీ !
మనరైతుల బాధలు తీరాలీ !
దున్నేవాడే హక్కుదారుడని – ఢంకాకొట్టి చాటాలీ
ఢంకాకొట్టి చాటాలీ !

శాంత : కలవారింట్లో పుట్టినవాడూ – లేమిని వరించి వచ్చినవాడూ
కష్టజీవిగా బ్రతకడమే—తన పరమార్థంగా ఎంచేవాడూ
త్యాగం శీలం గలిగిన నాయకు – డొక్కడుండినా చాలూ
కోటికి ఒక్కడుండిన చాలూ – దేశానికి ఎంతో మేలూ !

కోరస్ : దేశానికి ఎంతో మేలూ ॥రైతేరాజ్యం ఏలాలీ॥

రాము : నీ గొప్పచెప్పుకొని తృప్తిచెందకు – ఆవేశాలతో చిందులెయ్యకు
కష్టజీవిలా ఐక్యతలో – దేశానికి మోక్షం వుందని చెప్పు
తినికూర్చుండే సోమరిపోతుల – దవ్చీలికపై చెల్లవురా
ఆ—పప్పులేమి యిక ఉడకవురా

రాము : రైతేరాజ్యం ఏలాలీ
శాంత : మనరైతుకు రక్షణ కావాలీ
రాము : మనరైతుల బాధలు తీరాలీ
ఇద్దరు : దున్నేవాడే హక్కుదారుడని
ఢంకాకొట్టి-చాటాలీ – ఢంకాకొట్టి చాటాలీ

7

పాడినవారు : — రచన :
పి. బి. సుకుమార్ — సి. నారాయణరెడ్డి

పుల్లయ్య : మనిషిని నమ్మితే ఏముందిరా
మట్టిను నమ్మినా ఫలితముందిరా ! నాన్నా !
తీవెను పెంచితే పూలిసుందిరా
గోవును పెంచితే పాలిస్తుందిరా

పాముకు మొక్కుతుంటె పక్కకు తొలగునురా
మనిషిని నమ్ముకుంటె పచ్చివిషం దొరుకునురా
పచ్చివిషం దొరుకునురా ॥మనిషిని నమ్మితే॥

కుడిచిన పొదుగునే పొడిచేవారున్నారు
పెట్టినచేయినే విరిచేవారున్నారు
బంధువులని చెప్పుకొనే రాబందులు ఉన్నారు
మేకవన్నె పులులూ ఈ లోకమంతా ఉన్నారు
ఈ లోకమంతా ఉన్నారు ॥మనిషిని నమ్మితే॥

మెత్తగ మసులుకుంటె మెతుకుపుట్టదు! నాన్నా!
మంచికి ఈలోకం విలువకట్టదు!
ఏటికి ఎదురీదనిదే గట్టు దొరకదు
ఎత్తుకు పైఎత్తులేక ఏదీ జరగదు ॥మనిషిని నమ్మితే॥

పాడినవారు : **8** రచన :

ఎస్.పి. బాలసుబ్రమణ్యం, మాధవపెద్ది సి. నారాయణరెడ్డి
యల్. ఆర్. ఈశ్వరి బృందం

రాజు : హే! మహా ప్రభో!
(రాము) పొందుగ మీ కీరితి జన
బృందమ్మున దూకి దూకి ఫెళ ఫెళమనుచుపీ
రాణి : సందుల గొందుల దూరి ప
సందుగ ఎగబ్రాకెనయ్యా! సరసాల జియ్యా
బృందం : మేటి సరదారు వయ్యా
తదిగినతోం! తదిగినతోం! తదిగినతోం!
వంతకుడు : మహాప్రభువుల దర్శనార్థము వచ్చిన
(పుల్లయ్య) నిమిత్తమేమి సెలవీయు వయ్యా
రాజు : కప్పల బెకబెక లట్టుల
డప్పుల చప్పుడులవోలె డమడమ మనుచున్

రాణి : గుప్పున వ్యాపించెను ఓ యప్పా ! మీ పెండ్లివార్త !
అఖిల జగాలన్ నిన్ను ! ఇక పొగడ జాలన్
బృందం : తళాంగు తధిగిణ పితకతోం ! తళాంగు తధిగిణపితకతోం
సూత్రధారుడు : ఓ....ఆ....ఆ....ఆ....ఆయ్యా !
కోరస్ : తాంగిట తకఝుణు – తాంగిట తకఝుణు
తాంగిట తకఝుణు – తాంగిట తకఝుణు
తాంగిట తంధినతోం – తాంగిట తకధినతోం
కృష్ణుడు : వెడలె యదువంశ భూషణుడు – బంగారు రథముపై
(రాము) వెడలె శరణాగత పోషణుడు
ఒక్కచేతిలో చక్రము మెరయగ
కోరస్ : ఒక్కచేతిలో చక్రము మెరయగ
కృష్ణుడు : ఒక్కచేతిలో వేణువు వెలయగ
కోరస్ : ఒక్కచేతితో వేణువు వెలియగ
కృష్ణుడు : దారిలోన నరనారులు పౌరులు – బారులుదీరివి బొరాయనగా
వెడలె యదువంశ భూషణుడూ !
సూత్ర : ఆ ప్రకారంగా బాలామణి రుక్మిణి పంపిన ప్రణయసందేశము
(పుల్లయ్య) భూసురోత్తముని వలన విని — వల్లెయని గోపాలచూడామణి
ఏప్రకారంగా సెలవిచ్చెనయ్యా అంటే
కృష్ణుడు : హరిపొంధు గోరిన సిరివోలె రుక్మిణి
(రాము) వలచె నన్నేయని తెలియునయ్యా
హరిపొంధు గోరిన – సిరివోలె రుక్మిణి
వలచె నన్నేయని తెలియునయ్యా !
ఎల్లప్రాయమందె బొమ్మల కొల్వులో నన్నె
వలచినదంచును తెలియునయ్యా !
2) రమణీలలామ రూపము నా హృదయసీమ
చెరిగిపోలేదని చెప్పవయ్యా
కలలోననైన ఆ కన్నియపేరె స్మ
రించెదనని విన్నవించవయ్యా

3) అన్నకాదన్న అయ్యా బొనవకయున్న
ఒక్క శిశుపాలుడే కాదు దిక్కులన్నీ ఎత్తివచ్చినగాని హేం ।
జయించి మించి – కలికి నేలుకొందునటంచు తెలుపవయ్యా
సూత్ర : అంతట శ్రీకృష్ణభగవానుడు ఏ ప్రకారంబుగా బయలుదేరి
(పుల్లయ్య) నాడయ్యా అంటే –
కృష్ణుడు : అదిగదిగో నా రుక్మిణీ – అల్లదుగో అందాల బాలామణీ
(రాము) అదిగదిగో నా రుక్మిణీ ముక్కోటిదేవతల మొక్కులూచెల్లించి
కోరస్ : మొక్కులూ చెల్లించి
కృష్ణుడు : కొండంతబరువు తనగుండెల్లో భరియించి
కోరస్ : గుండెల్లో భరియించి
కృష్ణుడు : నారాకకై వేచి కనులు కాయలుగాచి
కోరస్ : నారాకకై వేచి కనులు కాయలుగాచి
కృష్ణుడు : నడయాడినదిచూడు – అడుగులో అడుగేసికొనుచు
అదిగదిగో నా రుక్మిణీ ...
సురగరుడ – ఖచరకిన్నెరులైన
భీకరాసురులైన – నరపాలవరులైన – ఎదురైన
క్రొదము సింగమురీతి ఉప్పించి దూకి
కోరస్ : ఉప్పించి దూకి
కృష్ణుడు : చేతనిడుకొనిపోదు నా పైడి బొమ్మను
కోరస్ : నా పైడి బొమ్మను
కృష్ణుడు ; ఎత్తుకొనిపోదు నాముద్దుగుమ్మను
కోరస్ : ఎత్తుకొనిపోదు నాముద్దుగుమ్మను
కృష్ణుడు : ఎత్తుకొనిపోదు కోరస్ ఎత్తుకొనిపోదు
ఎత్తుకొనిపోదు ఆ....ఆ....ఆ....

*

నటరత్న ఎన్. టి. రామారావు నటించు

"మా రెండవ చిత్రము"

❖

దర్శకత్వం :


బి. ఏ. సుబ్బారావు

❖

నిర్మాత. | నిర్వహణ :

కోట్ల వెంకట్రామయ్య | మేడా వెంకటరమణమూర్తి

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-2


కళా చిత్ర వారి..
రైతుబిడ్డ
కత్వం: బి.ఏ.సుబ్బారావు